క్లుప్తంగా

వైభవంగా శ్రీరాముని పట్టాభిషేకం


శ్రీరాముని పట్టాభిషేకం జరిపిస్తున్న వేదపండితులు

తెర్లాం: శ్రీరామనవమి వారోత్సవాల్లో భాగంగా మండలంలోని నందబలగ గ్రామంలో ఉన్న రామాలయంలో రాముని పట్టాభిషేకం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం వేదపండితుల వేదమంత్రోచ్ఛరణల నడుమ కనుల పండువగా జరిగిన శ్రీరాముని పట్టాభిషేకాన్ని చూసేందుకు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు పోటెత్తారు.

ఘనంగా వేంకటేశ్వరస్వామి చక్రస్నానం


ఉత్సవమూర్తికి చక్రస్నానం చేయిస్తున్న అర్చకులు

రాజాం సిటీ: మండల పరిధి అంతకాపల్లిలో వేంకటేశ్వరస్వామి చక్రస్నానం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ నెల రెండో తేదీ నుంచి జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా తిరుమల, తిరుపతి దేవస్థానం వేద పండితుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. అనంతరం స్వామివారికి పుష్పయాగం నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ ఇన్‌స్పెక్టర్ శేషుబాబు, సూపరింటెండెంట్ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

వస్త్రదానం


నిరుపేదలకు వస్త్రదానం చేస్తున్న దాతలు

బొబ్బిలి: స్థానిక కుమ్మరి వీధిలో స్వర్గీయ కేవీ రమణ జ్ఞాపకార్థం ఆయన కుటుంబీకులు 200 మంది నిరుపేదలకు వస్త్రదానం చేశారు. చీరలు, దుప్పట్లు పంపిణీ చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన

రాజాం: పట్టణంలోని మారుతీనగర్ ఐదవ లైన్‌లో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను మున్సిపల్ కమిషనర్ డీటీవీ కృష్ణారావు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఆయన వెంట ఏఈ రత్నాకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి బోర్లకు మరమ్మతులు

రేగిడి: మండలంలోని కొండవలస, చిన్నశిర్లాం, పెద్దశిర్లాం, ఏపీ పురం, తదితర గ్రామాల్లో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పాడైన తాగునీటి బోర్లకు శుక్రవారం మరమ్మతులు చేయించారు. క్రాస్‌ప్రోగ్రాం ద్వారా తాగునీటి వనరులను బాగు చేస్తున్నామని జేఈ శ్రీచరణ్ అన్నారు.

పగడాలమ్మ జాతర ప్రారంభం

సంతకవిటి: మండలంలోని జావాం గ్రామంలో పగడాలమ్మ ఆలయ 24వ వార్షికోత్సవ జాతర శుక్రవారం ప్రారంభమైంది. ఈ నెల 9 వరకు మూడు రోజుల పాటు ఈ జాతర జరుగుతుందని పంచాయతీ సర్పంచ్ బోనెల ప్రసాద్ తెలిపారు. తొలిరోజు పేరంటాలకు భక్తులు ముర్రాటలు చెల్లించారు.

ఆహార నియమాలతో ఆరోగ్యం పదిలం


గార్రాజుచీపురుపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న ఉద్యోగులు

రాజాం సిటీ: ప్రతి ఒక్కరూ మంచి ఆహార నియమాలు పాటిస్తే ఆరోగ్యం కాపాడుకోవచ్చునని ఆప్థాలమిక్ అధికారి ఎస్.వసంతరావు అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మండల పరిధి గార్రాజుచీపురుపల్లి సచివాలయంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం తీసుకుంటున్న ఆహారం, పని ఒత్తిడి కారణంగా అసంక్రమణ వ్యాధులు ప్రబలుతున్నాయన్నారు. 30 ఏళ్లు దాటిన ప్రతిఒక్కరూ బీపీ, సుగర్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనంతరం సచివాలయ సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు.

మానవాళి పాపపరిహారానికే..
ఏసు శిలువ మరణం

బొబ్బిలి, రాజాం నియోజకవర్గాల్లో గుడ్‌ఫ్రైడే శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సమస్త మానవాళి పాపపరిహారానికి ఇదేరోజున ఏసు ప్రభువు శిలువ మరణం పొందుతారు. ఈ నేపథ్యంలో క్రైస్తవులంతా రోజంతా ఉపవాస ప్రార్థనలతో లోక రక్షకుడైన క్రీస్తును స్తుతించి, ఆరాధించారు. ప్రజల కోసం ఆయన పడిన కష్టాలను గుర్తు చేసుకున్నారు. ఎదుట వారు చేసిన తప్పులను క్షమించి, వారిని ప్రేమించాలన్న జీసస్ బోధనలను ప్రతిఒక్కరూ అనుసరించాలని, ప్రపంచ శాంతికి కరుణామయుని బాటలో నడవాలని మత బోధకులు తెలిపారు.

–సాక్షి నెట్‌వర్క్


రామభద్రపురం: క్రీస్తు ప్రార్థనల్లో పాల్గొన్న భక్తులు


వంగర: రక్షక భటుల నడుమ ఏసుక్రీస్తు వేషధారణలో సిలువ మోస్తున్న క్రీస్తు భక్తుడు


రేగిడి : సంకిలిలో సిలువ ప్రదర్శన చేస్తున్న ఫాదర్, తదితరులు


వంగర: శిలువ మోస్తున్న క్రీస్తు వేషధారి


రాజాం: గుడ్‌ఫ్రైడే సందర్భంగా జీసస్ శిలువ మార్గం ప్రదర్శన


తెర్లాం: ఏసుక్రీస్తు శిలువ మరణం ప్రకటిస్తున్న మత విశ్వాసులు


బొబ్బిలి: గొర్లెసీతారాంపురంలో ఏసుక్రీస్తు శిలువధారణ


రాజాం: ఆర్‌సీఎం చర్చి వద్ద గుడ్ ఫ్రైడే ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కంబాల జోగులు


బొబ్బిలి: ఆర్‌సీఎం చర్చి నుంచి భారీ శిలువను మోసుకుని వెళ్తున్న క్రైస్తవులు


బాడంగి: ముగడలో భుజంపై శిలువ మోసుకుని, వెళ్తున్న క్రీస్తు వేషధారి


రాజాం సిటీ: ఇమ్మాన్యుయేల్ చర్చిలో ప్రార్థనలు

సీఎం జగన్ పాలన దేశానికే ఆదర్శం

- ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పలనాయుడు

బొబ్బిలి: రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న పాలన దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పలనాయుడు అన్నారు. శుక్రవారం స్థానిక పట్టణంలోని లోకబంధు రెసిడెన్సీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి, ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. కుల, మత, పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారులకు పథకాలు అందజేయడం జరుగుతోందన్నారు. పథకాల లబ్ధిదారుల ఖాతాలకు నేరుగా నగదు అందజేసిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ సీపీ అని, ఇప్పటివరకు ఏ ఒక్క పథకంలోనూ అవినీతి జరిగిందన్న దాఖలాలు లేవన్నారు. ఇదే ప్రభుత్వ పారదర్శక పాలనకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలోని సచివాలయ వ్యవస్థ ద్వారా అందుతున్న సేవలతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం, జగనన్నే మా భవిష్యత్–మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాల్లో భాగంగా ఇంటింటికీ వెళ్లినప్పుడు ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూస్తుంటేనే ప్రభుత్వ పాలన అర్థమవుతోందన్నారు. నాయకులు, కార్యకర్తలంతా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, వచ్చే ఎన్నికల్లోనూ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. అన్ని వర్గాలకు జగన్ సర్కారుతోనే న్యాయమన్నారు. సమావేశంలో బుడా చైర్మన్ ఇంటి పార్వతి, మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీకృష్ణారావు, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు ఇంటి గోపాలరావు, శంబంగి వేణుగోపాల నాయుడు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంబంగి

ఉపాధి పనుల పరిశీలన

రాజాం: మండలంలోని పెనుబాకలో జరుగుతున్న ఉపాధి పనులను ఎంపీడీఓ బాసూరీ శంకరరావు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మస్టర్లు పరిశీలించి, వేతనదారులతో మాట్లాడారు. వేసవి నేపథ్యంలో పనుల వద్ద తాగునీరు, టెంట్లు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ సాయిరాం, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.


వేతనదారులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ శంకరరావు

ఘనంగా జగదాంబ సహిత జగదీశ్వర కల్యాణం

రేగిడి: మండలంలోని పెద్ద శిర్లాం జగదీశ్వర శివాలయంలో జగదాంబ సహిత జగదీశ్వర స్వామి కల్యాణం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన లెంక సూరపునాయుడు, ఆలయ ధర్మకర్త లెంక జగన్నాథంనాయుడు, జయలక్ష్మి, గోవిందనాయుడు, సర్పంచ్ లెంక రాంబాబు, తదితరుల ఆధ్వర్యంలో కల్యాణం జరిగింది. అనంతరం భారీ అన్నసమారాధన నిర్వహించారు.

ఎర్ర చెరువును అభివృద్ధి చేయండి..

రాజాం: రాజాం రోడ్డు విస్తరణలో భాగంగా ఎర్ర చెరువును కూడా అభివృద్ధి చేయాలని పట్టణవాసులు కోరారు. రోడ్డు పనుల పరిశీలనకు శుక్రవారం వచ్చిన మున్సిపల్ కమిషనర్ డీటీవీ కృష్ణారావును వైఎస్సార్‌సీపీ రాజాం టౌన్ కన్వీనర్ పాలవలస శ్రీనివాసరావు, తదితరులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చెరువు అభివృద్ధికి వుడా నుంచి రూ. 2 కోట్ల వరకు నిధులు వచ్చాయని, ఆ పనులు ఇంతవరకూ ప్రారంభంకాలేదని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. అభివృద్ధి పనులు త్వరితగతిన చేపట్టాలని కోరారు.


కమిషనర్‌కు వివరాలు వెల్లడిస్తున్న వైఎస్సార్‌సీపీ కన్వీనర్ శ్రీనివాసరావు, పట్టణవాసులు

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎంపీపీ ఆర్.ఎస్.నాయుడు


మాట్లాడుతున్న ఎంపీపీ నాయుడు

మెంటాడ: ప్రజాసంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ ఆర్.ఎస్.నాయుడు అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలోని తన చాంబర్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలు ప్రజల సంక్షేమానికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. ఏప్రిల్ 20వ తేదీ నుంచి జగనన్నే మా భవిష్యత్–మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. పార్టీ నేతలు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లంతా ఇంటింటికీ వెళ్లి, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న పథకాలను వివరించాలన్నారు. అలాగే ప్రభుత్వంపై ప్రతిపక్షాలు, ఎల్లోమీడియా చేస్తున్న దుష్ప్రచారం తిప్పికొట్టాలని, ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలన్నారు. సమావేశంలో పార్టీ నేతలు ఎస్.ఇ.రావు, కె.టి.రావు, ఎల్.రత్నాకర్, హనుమంతురాజు, ఎం.అప్పలనాయుడు, ఆర్.రామారావు, ఎస్.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

జనంలోకి జగనన్న సైనికులు...

ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డితోనే రాష్ట్ర భవిష్యత్ ముడిపడి ఉందని.. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక ఎంత అభివృద్ధి జరిగిందో, ఎన్ని సంక్షేమ పథకాలు అమలయ్యాయో వివరించేందుకు జగనన్న సైనికులు రంగంలోకి దిగారు. పార్టీ అధిష్టానం పిలుపు మేరకు శుక్రవారం నుంచి ఈ నెల 20 వరకు చేపట్టనున్న 'జగనన్నే మా భవిష్యత్–మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, జేసీఎస్ కన్వీనర్లు, కార్యకర్తలు వాడవాడలా ఇంటింటికీ తిరిగి, జగన్ సర్కారు చేస్తున్న అభివృద్ధిని వివరిస్తున్నారు. ఇళ్ల యజమానుల అనుమతి మేరకు సీఎం జగన్ స్టిక్కర్లు గోడలకు అతికించారు. ప్రతిపక్షాలు, ఎల్లోమీడియా చేస్తున్న కుట్రలను ఎమ్మెల్యేలు ప్రజలకు చెబుతున్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా.. సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా మళ్లీ వైఎస్సార్ సీపీకే ఇవ్వాలని కోరుతున్నారు. పెద్దఎత్తున పార్టీ శ్రేణుల కోలాహలంతో గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొంది.

– బొబ్బిలి/రాజాం నెట్‌వర్క్


వంగర: అరసాడలో సంక్షేమ పథకాలపై వివరిస్తున్న ఎమ్మెల్యే కంబాల జోగులు


రాజాం : గడిముడిదాంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహిస్తున్న ఎంపీపీ లావేటి సులోచన, తదితరులు


రాజాం : బుచ్చింపేటలో ప్రజలత మాట్లాడుతున్న ఎమ్మెల్యే జోగులు


బొబ్బిలి: మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ మండల అధ్యక్షుడు వేణుగోపాల నాయుడు, ఎంపీపీ లక్ష్మి


సంతకవిటి: వాసుదేవపట్నంలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ జగన్ మోహన్‌రావు, తదితరులు


రేగిడి : బుడితిపేటలో మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లు అంటిస్తున్న ఎంపీపీ దార అప్పలనరసమ్మ, వైస్ ఎంపీపీలు


రామభద్రపురంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల క్యాలెండర్ అందజేస్తున్న ఎంపీపీ లక్ష్మణరావు


బాడంగి: కోడూరులో వలంటీర్లకు మా నమ్మకం నువ్వే జగన్ మెటీరియల్ పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ రామారావు తదితరులు


తెర్లాం: నెమలాంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న పార్టీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు


తెర్లాంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ ఉమాలక్ష్మి


వంగర: పటువర్ధనంలో ఇంటింటికీ వెళ్లి స్టిక్కర్లు అంటిస్తున్న మండల విప్ తెంటు కుమారి, జోగినాయుడు


బాడంగి: కోడూరులో ఇంటి యజమానికి ప్రభుత్వ పథకాలు వివరించి, స్టిక్కర్లు అంటిస్తున్న దృశ్యం